Regd No. N. 45 / M. 3813

103002

మా గ్రంథాలు
గోలకొండ పత్రికా ఆఫీసు.

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ స్వభాను జ్యేష్ఠ శు ౧౧ సోమవారము ● సంచిక ౧౧

పాంటిలేరియాను బ్రిటిషు, అమెరికా సేన లాక్రమించినవి

లాంపెడూసా దీవిలోను బ్రిటిషు పక్ష సేనలు దిగినవి

డీగాలు, గిరాడు గారలకు మరల భిన్నాభిప్రాయములు

బ్రిటిషు ప్రధానిచర్చిలుగారు అమెరికా సంయుక్తరాష్ట్రములకు పోయి అక్కడ రూజ్వెల్టుగారితో ఆలోచనలుచేసి, అక్కడినుండి ఉత్తరఆఫ్రికా యుద్ధరంగమునకు పోయి తిరిగి ఇంగ్లాండునకు వచ్చినతర్వాత జూనునెల ౮వ తేదీన బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభవారికి ఉపన్యసించుచు ముందుతలపెట్టిన యుద్ధచర్యల విషయమున అమెరికా సంయుక్తరాష్ట్రములవారికిని బ్రిటిషువారికిని ఒక్కటే అభిప్రాయము కుదిరినదని చెప్పిరి.

ఆ యుద్ధచర్య లెక్కడ ఎప్పుడు ప్రారంభమగునో చెప్పుటకు నిరాకరించిరి, మధ్యధరా సముద్ర ములోను ... యుండునట్లు బహుముఖములైన యుద్ధచర్యలు జరుగబోవుచున్నవని చెప్పిరి.

చర్చిలుగారిట్లు చెప్పినతర్వాత వచ్చిన వార్తలను బట్టి మధ్యధరాసముద్రమునందు సిసిలీకి ... ఇటలీకి సమీపమునందుండు పాంటిలేరియా దీవిలో ఇటాలియను సైనిక దుర్గములను రక్షించుటకు నియమింపబడిన ఇటాలియను సేనానాయకునికి తెలియకుండ పాంటిలేరియాలోని ఇటాలియను సేనలు బ్రిటిషు సేనలను ప్రతిఘటించుటమానివేసినవని ... వార్త వచ్చినది. [illegible]

[illegible]

భారతదేశ ప్రతిష్టంభన నివారణ యత్నము

బ్రిటిషు యుద్ధమంత్రివర్గ సభ్యునికి డాక్టరు సుబ్బరాయన్ గారి లేఖలు

మదరాసు, జూన్ ౧౧

భారతదేశములోని ప్రతిష్టంభనను నివారించుటకొరకును, కేంద్రమునందు జాతీయ ప్రభుత్వమును ఏర్పాటు చేయుటకొరకును ప్రయత్నించు తలంపుతో డాక్టర్ సుబ్బరాయన్ గారు బ్రిటిషు యుద్ధమంత్రి వర్గములోని ఒక మంత్రికి లేఖలు వ్రాయుచున్నారు. ఆ లేఖలలో వారు కాంగ్రెసును సంయుక్తజాతులయొక్క పక్షమున నున్నదనియు, భారతదేశరక్షణకై ప్రజలను సన్నద్ధులను చేయుటకొరకును, ఆ ప్రజలు ... సంపూర్ణముగ తోడ్పడునట్లు చేయుటకొరకును అన్నిపార్టీలనుండి తీసుకొనిన ప్రతినిధులతో ... [illegible] (యు-ప్రె.)

[illegible]

ట్యూనీషియాలో బ్రిటిషు, జర్మనీల నష్టాలు

[illegible]

రూజ్వెల్టు గారి హెచ్చరిక

[illegible]

పుకట్లోనే సంధిప్రయత్నము

[illegible]


రష్యా

[illegible]

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర జ్యేష్ఠ శు. ౧౧ సోమవారము

ఆహ్వానసంఘాధ్యక్ష భాషణము



దేశాంధ్ర మహాసభ దక్షాది శేషంతో కూడుకొన్నట్టిది. క్రొత్త క్రొత్త పోకడలతో పోయినట్టిది. ఆహ్వానసంఘము కాంగ్రెస్ ప్రాధాన్య ముకలది. మహాసభ జాతీయవాదుల ఆధిక్యము కలట్టిది. సభలో నినాదాలు చెలరేగినవి. తుదకు ఒకమారు అధ్యక్షుల వారు "ఏమన్నా అన్ని అనర్థమైనట్టి నినాదాలు" అని అనవలసివచ్చెను. ఆక్రోశాలు పెరిగిపోయినట్లు వ్యక్తమయ్యెను. అనుకూలురను జిందాబాద్ అన్నారు, ప్రతికూలురను ముర్దాబాద్ అన్నారు. వాలంటియర్లు ఓట్లకాలమందు అతిశ్రద్ధను ప్రకటించినారు. అధ్యక్షులు దానిని ఒప్పుకొనలేదు. వారిని ... తొలగువన్నారు. వారికికోపం వచ్చింది. తమ వాలంటీరు చిహ్నాలను దించినారు. "మాకొద్దు ఈవల్లదొరతనము" అను రాగములోనికి దిగినారు. తుదకు ఎట్లో సమాధాన పడినారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు సర్వజనప్రియులును కపట మెరుగనివారును అయిన కాంగ్రెసు వైసూర్యా గారు, ప్రథమకబళే మక్షికాపాతః అన్నట్లు తాకిన్నారు. "నేను దేనిగేటుసకా నందీ" అని తెలుపుకొన్నారు. "నాపని అయిపోతూనేఉయట హోటలులో పీఠము వేస్తాములే" అనికూడా అన్నారు. ఎత్తుకుంటూనే అధ్యక్షా అన్నారు. అధ్యక్షుడే లేకుండెను అంతవరకు కాంగ్రెసు ప్రతినిధులారా అన్నారు. అందరూ కాంగ్రెస్వారు. ఉపన్యాసం ఇంగ్లీషులో ఇచ్చినారు. ఇది ఆంధ్రమహాసభ చరిత్రలో అపూర్వమగుఘట్టము. వారికి తెలుగురాదు. అందుచేత యీక్రొత్తపద్ధతిని వలంబించినారు.

"ఆంధ్రమహాసభలోని ఎడమచేతివారు (అనగా కాంగ్రెస్వాళ్లు) ఒకవిషయమును స్పష్టముచేసినారు. వారు వర్గయుద్ధమును కోరునట్టివారు (issues of the class struggle that they represent) అని వైసూర్యా గారు అందరికిన్ని స్పష్టముచేసినారు. ఎడమచేతివారు ఇంతవరకు ఇది తప్పనిఅనలేదు. వర్గయుద్ధమం అనగా ధనికులకును, కాస్మికులకును పోరాటము కల్గించుట. మతపక్షవాదములుకూడా స్పష్టవాదములే అని అన్నారు. వచ్చిన చిక్కంతా ఆ మితవాదులతో ఆనాయకులతోనే అని అన్నారు. వారెవ్వరోయేమో. కాంగ్రెస్లకు, మితపక్షవాదులకు చేరని వారంతా యీవర్గములో చేరినవారని అర్థముచేసుకొనవలెనో యేమో. మితవాద నాయకులుఅని అన్నారు. అట్లయితే అతివాదనాయకులున్నారనికూడ. వారెవ్వరో తెలుపలేదు. కాంగ్రెస్లు ప్రత్యేకముగా పేర్కొనబడినారు కావున వారున్నూ కానట్లున్నది. ఆ మితవాదులు ఎట్టివారు? అటు ధనికులకు తోడ్పడుతారు. ఇటు పేదలకు సాయపడుతారు. మధ్యనిరోధం కావలె అంటారు. కట్టు ఇజారాలున్నూ కావలెనంటారు అని అన్నారు. ఇట్టివారు మాకుకానరారే. డాక్టరు వైసూర్యాగారు దేశీనాయకుల నిదానమునుబాగా చేయలేదు.

డాక్టరుగారు రైతుల విషయము విపులముగా చర్చించినారు. ప్రజలకు ఆర్థికసుస్థితి మొదటచూడవలెను. వారికి పొట్టయే ప్రధానము. అది లేనంతవరకు వారికిభాష, సంస్కృతి బోధించితే తప్పుఅని అన్నారు. ఇది పాతకాలపుముచ్చట. ఈవాదాలు ౪ ఏండ్లనాడు చెలరేగియుండెను. వారికినాటిముచ్చటయే మిత్రుడొ తెలిపినట్లున్నది. దాన్నిపై యింతదూరం భాష్యంచేసినారు. పొట్టకుబదులు భాషను, సంస్కృతిని ప్రపంచములో ఎవ్వరున్నూ జనులకు తినిపించలేదు. అదివేరు, ఇదివేరు. భాషాసేవ చేసేవారు ఎందరో పొట్టకులేక కటికోపవాసాలుచేసినారు. వారికదే ఆనందము. చదువుసంధ్యలవాసన యెరుగని బిచ్చగాండ్రుకూడా ఉపవాసాలు చేసినారు. వారికందు ఆనందము లేదు. కారల్మార్క్స్ ఎన్నోమారులు పొట్టలేక అవస్థపడెను. కాని అతడు తన సంస్కృతిని వదలుకొనలేదు. కావున ఈచర్చలను అనవసరముగ డాక్టరుగారు లేవదీసినారు. మన సామాన్యజనులకు పొట్టదొరికే విధానమును చూపించుటలో అందరికిన్ని—కాంగ్రెసు ఎడమచేతులకు, మతవర్గాలకు, మితవర్గాలకు, నాయకులకు, ప్రభుత్వానికికూడా అభిలాషకలదు.

తుదకు కాంగ్రెసు వైసూర్యాగారు పత్రికలపై విరుచుకొని పడినారు. అన్నీ గులాంపత్రికలన్నారు. మాకు అభిమానం కొట్టుకొనిపోతుంది. మేము పూర్తిగా గులాములుకాము. పత్రికలన్ని ఒకవిధముగా పరీక్షకువ్రాసే విద్యార్థులవలె ఆవరించుకొనుచున్నవి నిజమే. కాని మాపరీక్ష తీసుకొనేవారు ప్యాసుచేయించే అభిలాషతో నుండేవారే కాని ఫేల్చేయించు దీక్ష వారికిలేదు. నెలకు ౨౦౦౦ రూపాయీలను వార్తలవీజన్సీలకిచ్చుట వ్యర్థమైనపని అన్నారు. దానితో మేమేకీభవించుతాము. మేమినాటను ఏదేనిమిదేండ్లనాడే అన్నామని ఎన్నిమారులు తెలిపినాము.

ఆంధ్రమహాసభకు ఆహ్వానసంఘాధ్యక్షులైన వైసూర్యగారు ఆంధ్రభవిష్యత మన తెలంగాణాలో వెలువడకపోయినను బాధపడినారు. ఇప్పటికి మద్రాసునుండి తెప్పించినారు. నాల్గవవారు ... నారు, బహుశా వారికన్ని లభించియుండును. కాని వారి వంకదూపువల్ల అందకపోయినా ఆగినారు. మల్లీపూర్వపరిస్థితి తెల్పడినాడు ఒక టికానక్షరాలు ... వినపత్రికలను మాచేతుల్లాము సనకు లభించగలదు.

"ఆంధ్రప్రత్యేకదేశము జిందాబాద్" అని కాంగ్రెసు వైసూర్యాగారితోపాటు మేమున్నూ అంటున్నాము.

శ్రీకృష్ణ ప్రకటనశాఖవారొట్లు తెలుపుచున్నారు.

హైదరాబాదు నగరు మునిసిపల్ గార్డెన్లో తోటలో నూతనముగ నిర్మింపబడినవి. ... అనుమతి ... ఉపయోగించుకోవచ్చును. ... కంపెనీలో కాని ... షేరుకంపెనీలో కాని నాశనము చేయకుండా ప్రభుత్వమువారు సాయపడగలరని వారికి చెప్పబడినది.

* *

కార్వే విద్యాపీఠ పరీక్షాఫలితాలు

[బాలికల ఉన్నత పాఠశాల

[నారాయణగూడెం, హైదరాబాదు—దక్కను]నుండి ఉత్తీర్ణులైన బాలికలు,

[౫౨] జోగిపల్లి, రాధాబాయి (3వతరగతి) యస్. హై.ఎ.

[౭౩] తాడూరి ప్రేమలతాదేవి (3వతరగతి) యస్. హై.ఎ.

[౧౦౭] ఋస్వసుమిత్రారెడ్డి. (రెండవతరగతి)

ప్రవేశపరీక్ష

[౫౭౧] పి.అహల్యాదేవి (రెండవ), [౫౭3] యం. విమలాకుమారి (రెండవ) [౫౭౮] యం. కమలాదేవి (పాసుక్లాసు.)

అమ్లాద ౧౧, ౧౨వ తేదులలో ప్రతిదినము సాయంకాలము ౭ గంటలనుండి హైదరాబాదు (దక్కను) నగరమందలి ధూల్పేటలో ప్రభాత్ పాఠశాలయొక్క చతుర్థవార్షికోత్సవము జాలి హనుమాన్ వద్ద బాబా వెంకటదాస్ మఠము మైదానములో జరుపబడును. పండిత వినాయక రావు (విద్యాలంకార్) పండిత శ్రీపతిరావు (హైకోర్టుజడ్జి), బి. రాంకిషన్ రావు, పండిత్ నరేంద్ర గారు ఉపన్యాసాలు జరుగును. స్త్రీలకు ప్రత్యేకస్థలము. ౧౧వ తేది ఉదయం ౭ ౩౦ గం. నుండి యజ్ఞము ధ్వజారోహణము, మధ్యాహ్నము ౨ గంటలనుండి ౪ గంటలవరకు వాదవివాదములు, సాయంత్రము ౭ గంటలనుండి ఉపన్యాసాలు జరుగును. ౧౨వ తేదిన ౭-౩౦ గంటలనుండి యజ్ఞము మధ్యాహ్నము ౨ గంటలనుండి ౪ గంటలవరకు శ్రీ మతి రంగమ్మ ఓబుల్ రెడ్డిగారి అధ్యక్షతలో స్త్రీల ప మ్మేళనము, సాయంకాలము ౭ గంటలనుండి ఉపన్యాసములు జరుగును.

* *

రెండవ హైదరాబాదు మండల సభలు మహాసభను. హైదరాబాదు నగరములో జరుపుటకై పి. వెంకటస్వామిగారు అధ్యక్షులుగను, బి.రంగయ్యగారు కార్యదర్శిగను ఒక ఆహ్వానసంఘము ఏర్పడినది. మహాసభనుమ్మో జెలలో జరుపవలెనని తలంపు.

* *

హైదరాబాదునగరములో మునిసిపల్ హాస్టలు కు ... ఆఖరుపారములో వ.షువ నిజాం ప్రభుత్వపు నిర్మాణ ... మంత్రియగు రాజా ధన్వ కరణ బహాదరు గారు ప్రారంభోత్సవమును జరుపగలరని తెలియుచున్నది.

* *

హైదరాబాదు సెంట్రల్ కోఆపరేటివ్ బోర్డులోసభ్యుడైన ... గారు రాజీనామానిచ్చినట్లు 'దక్కన్ క్రానికల్' కు తెలియుచున్నది.

* *

హైదరాబాదు పురపాలకసంఘమునకు క్రొత్త సభ్యుల ఎన్నికలకాలము సమీపించినది. ఈ ఎన్నిక విషయమై కొంతమందుసభ్యులును ... సు ఆలోచించుకొని ఆంధ్రమహారాష్ట్రకర్ణాటక మహాసభల, హిందూప్రజామండలిని, మజిలిసు మహాసభను, ... ఇత్తెహాదుల్ ముసల్మీనును, ఉస్మానియా గ్రాడ్యుయేట్లు అసోసియేషను, కాంగ్రెసువారి అసోసియేషను మున్నగువాటి ప్రతినిధులను సమావేశపరచి ఆలోచించ దలచుచున్నారు.

* *

సికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డువారు ఒక సమావేశములో బాలసేనసాగరు చెరువుకట్టవద్ద సికింద్రాబాదుకు ఏ పంపనుండే కన్నలా మైదానమును సంపాదించి విహారవిశ్రాంతిప్రదేశముగ చేయదలచినారు. కోస్టులను ... కార్యముచే ప్రతినెల ... మూగింది ... అధికారులకు హామీ ఇచ్చినారు.

* *

గోషామహలు బంగారుపెండీవర్తకుని రెండవ రోజు ఇద్దరు సివిలు పోలీసు అధికారులు అరస్టుచేసినారు. అరెస్టుచేసినసమయములో అతనిని మరియిద్దరును పట్టిపెట్టబడినవి ... అతని కార్యాలయము విమయములో ... ప్రవేశము సందేశము ... కొనుచున్నారు.

* *

ఖానాపూర్ జిల్లాలో ... ముల్కీ మీలకులు ... ఎక్కువగా చేర్చుకొని, ... స్థానముల నూతనముగ ... ఆలోచించుచున్నారు.

ఈ మజిలిస్ ... ముస్లిమువ్యవ్యాధికారులు ... చేరియున్నారు.

* *

హైదరాబాదు(దక్కన్) ... వసూలు ... ఖిలాఫత్ ... ప్రకటనలు ... దేశమును ... గోవిందరాజులు నాయుడు జమానతుపై వదలిపెట్టినారు. గోవిందరాజులు నాయుడు జమానతు చూపించలేకపోయిరి.

విజ్ఞానవర్ధని

● **అహింసా పరమో ధర్మః.**

మహమ్మదీబిన్ ఖాసిం సింధుపై దాడిచేసెను. తురకలు భారతదేశముపై దమ్ముట ఇదియే మొట్టమొదటివారు. దాహిరుడనురాజు స్వీకాకోటమునుబాగుచేసి ప్రతిఘటనకు సిద్ధపడగా సింధులోని బహుళసంఖ్యాకులైన జైనులిట్లనిరి: "మేమేమిన్నీ యుద్ధంచేయజాలము. రక్తపాతం మాకు సరిపడదు. శరణన్నవారిని రక్షించవలెనని ఖాసీమునఆజ్ఞయున్నది. కావున మాఅహింసాతత్వమును మేము పాలింపగోరుతాము." ఖాసీం సింధునుగెలుచుకొని జైనులను ఇతరులను చంపించెను.—(అంబేద్కర్—రాష్ట్రీయసాధులు)

● **అంటరానివారు**

మాలమాదిగలే అంటరానివారనుకొంటారు జనులు. నటులు అపాంక్తేయులు, అస్పృశ్యులు అని మనువాదులు శాసించియుండిరి. ముస్లిములు ఆదిలో భారతదేశమును గెలిచినకాలములో వారి చరిత్రకారు లిట్లువ్రాసినారు: "ఈదేశములో చాకలివారు, పగటివేషగాండ్రు బొమ్మరివారు, అంటరానివారుగ పరిగణింపబడుచున్నారు." ప్రాచీనకాలములో నేయువారినికూడా అంటరానివారినిగా పరిగణించిరి. అల్బెరూనీ [క్రీ.శ. ౧౧వశతాబ్దమువాడు] అంత్యజులలో ఈ క్రిందివారిని చేర్చెను: చాకలి, చర్మకారుడు, గారడి, మేదరి, నావికుడు, జాలరి, వ్యాధుడు, సాలె. —[అంబేద్కర్. రాష్ట్రీయసాధులు].

● **రక్షాబంధనము**

అక్బరుచక్రవర్తి హిందూముసల్మానులను కలిపి ఒకేజాతినిగా చేయజూచెను. ఈ సంవత్సరము సంక్రమణానంతరమొకనాడు అక్బరు తిలకమునుపెట్టుకొని హిందూవేషముతో దర్బారు వెళ్లెను. బ్రాహ్మణులు రత్నాలతోకూడిన బంగారుతీగెలను అతని మణికట్టుకుకట్టి దేవోస్తు(?) ఆశీర్వదించిరి. రాఖీకట్టుకొను ఆచారము ముసల్మానుసర్దారులలో ప్రబలిపోయెను.

హైదరాబాదు (దక్కన్)

కాచిగూడలోమంచు ఆర్యసమాజమందిరములో సోమవారం అమ్లాదం ౧౦వ తేది రాత్రి ౯ ౨౦ ల నుండి శ్రీయోగానందంగారియొక్కయు, డాక్టరు అక్బర్ అలీగారియొక్కయు ఉపన్యాసములు జరుగగలవు.

* *

హైదరాబాదునగరములో ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషనుయొక్క ఆర్థికసమితివారు ఈ రాష్ట్రమందు మామిడితోటలను వ్యాపారముసరణిపై పెట్టుటకు జనులనుప్రోత్సహించు ఉద్దేశ్యముతో మొదటిసారిగ ఏర్పాటుచేసిన మామిడిపండ్ల ప్రదర్శనమునకు జూను ౧౦వ తేదిన సాయంకాలము ౫గం.కు నవాబ్ గౌమేహదీయార్జంగ్ నవాబ్ మిర్జా జంగు బహాదరు గారు ప్రారంభోత్సవమును జరిపినారు. ఈప్రదర్శనమునుచూచుటకై అనేకులు ప్రభుత్వోధికారులు, జాగీర్దారులు, కంట్రాక్టరులు, ఇతరులు పెద్దలువచ్చియుండిరి. ౨౦౦ రకాలమామిడిపండ్లు ప్రదర్శితములయ్యెను. ప్రదర్శనమధ్యక్షులగు ప్రొఫెసర్ సయీదుద్దీన్ గారు తమ స్వాగతోపన్యాసమందు ఈరాష్ట్రమందుమామిడితోటలను వ్యాపారపుసరణిపై పెట్టుటకుగాను ఉస్మానియా గ్రాడ్యుయేట్లు సంఘపుఆర్థికసమితివారు సూచించిన ప్రణాళికను తెలిపినారు.

* *

యువకుడును ఓరుగల్లునివాసియును, నాయకుడును శ్రీయుత మల్లజనార్దన్ గారు ౨౨-౫-౪౩న చేరిన అకాలమృత్యువునకు బలియగుట కడుశోచనీయము. వీరుఇరువదిసంవత్సరములుకూడా నిండని దేశసేవాతత్పరులు. వీరిగుణములు, భావములు అత్యంతప్రశంసనీయములైనవి. ఖద్దరును, స్వదేశీవస్త్రములను ఎల్లప్పుడును సర్వకాలములయందు ఉపయోగించినాడీదేశముకు, సాంఘికనిర్బంధములుగా అములలో ఉన్నవాటిని ... మనుష్యత్వముకు ... అగస్టుమాసములో జరిగిన జాతీయోద్యమమునందు పాల్గొనిఆరెస్టుకాబడి, మూడుమాసములు ప్రిజనులైనను అనేకశ్రమలకోర్చుకొనెను ప్రజాహిత కార్యములందు పాల్గొనుచున్నారు. ఇట్టిదేశాభిమానిపోవుట వరంగల్ జిల్లాకు దేశానికికూడా తీరనినష్టము. వీరికాలమువలన మిత్రులు ... ఆత్మకు శాంతిప్రాప్తించుటకు శ్రీ నారికుటుంబమునకు నాసానుభూతి తెలుపుచున్నాను.

వెట్టిఅంజయ్యగుప్త

బొంబాయి కలకత్తా మెయిలు ప్రమాద హేతువు?

ఆకోలాయంనుండి

బొంబాయి-కలకత్తా మెయిలు ... జూను ... బయలుదేరిన ప్రమాదము ... సందర్భములో ... బోగీలు ... పట్టాలు తప్పుట ... ఆకోలా ... గారు ... స్టేషనునుండి వదలివేయబడినారు. ... నాగపూరు ... ప్రమాదము ... తెలియుచున్నది. ఈప్రమాదమును గురించి రైల్వేలసేవకులు ఇదివరకు విచారణచేయుచున్నారు.

జనగామలో తహసిల్దారుగారి లేవనింగు

పాటకపు జనుల నానావస్థలు

[స్వవి.] జనగాము. జులై ౨

ఈతాలూకా తహశీలుదారుగు సయ్యదుమహమూదుగారు ఖుదవనధిక్షేపించబడినారు. ఇక్కడ లేవనింగుపద్ధతి క్రొత్తతహశీలుదారుగారు ఏర్పాటు చేసినారు. కూలిజనము బ్రొద్దస్తమానము కష్టించి సావలాసంపాదించి పొట్టకూడు కల్లపుర్చు ... ను, లేవనింగుపద్ధతివల్ల సగముకూలీ చేసుకొను అవకాశముచిక్కుటలేదు. ఉదయము [౮] గంటలకు తహశీలుకచ్చేరికివచ్చి అక్కడమొదలు పెట్టుకొంటే వారు లోగాప్రాసుకొనిపోయిన టీక్కులోనే తెచ్చే, యితనిఫిర్యాది యున్నదెనో నిర్ధారణచేసి కోపమిచ్చేవరకు యెండలో రెండుగంటలలో అవును. తర్వాత కోపమునుచెల్లించుటకు బాణము దీటుబాజారులోవున్నది, అక్కడికివెళ్లి ధాన్యము తీసుకొవలెను. అక్కడతహశీలుశేగేదారుగారిని గుర్తించి అనుమతిచెందిన వారికిపత్రము ఇచ్చి ... సాలుచేసుకొన్నతర్వాత వారిదయతో అరగంటో ఒకగంటో కాలముజరుగును. ఈప్రకారముగా ... ను పొందియున్నను, ఇటువంటి పరిస్థితుల చాలా యిబ్బందుల పడుచున్నారు. పూర్వము తహశీలుదారుగారికాలములో బీదలకుతక్కువధరకు అమ్మే వసుధలకొట్లను ఏర్పాటుచేసిని ఎప్పటికప్పుడు— అక్కడనే ఇప్పించుచుఏర్పాట్లు వుండెను. దురదృష్టమువలన ఈక్రొత్తయేర్పాట్లు చాలాయిబ్బందులు కల్గుచున్నవి. ఏ ప్రాంతములో లేని లేవనింగుపద్ధతులను ఏర్పాటుచేయుటవల్ల ప్రజలలో కొంత అసంతృప్తి బయలుదేరినది.

ఇక్కడిసాహుకార్లు ప్రతిమకారుదారుపద్ద తన అమ్మకమునుబట్టి లాభముతో నుండి కొంతభాగము బీదజనులకు ధాన్యాములనిచ్చు దుకాణమునకు యివ్వవలెనని ఆజ్ఞాపించుకున్నారు. ధాన్యాదులు ఖరీదుప్రతి తక్కువనరకు ప్రజలకిచ్చుటలో వచ్చు లోటును భరించునటులుండ్లు తహశీలుదారుగారు ప్రయత్నము చేసినారు. అదిచాలా మంచిపద్ధతియే. ఈపద్ధతియిదివరకే వరంగల్లు మొదలగుప్రాంతములో జరుగుచున్నది. కాని యిక్కడి ... సర్కారు ముందు, అడిగినవి యిస్తే వారికిచాలా నష్టము వచ్చునుకాబట్టి అట్లు ... నిరాకరించి, ఒకవేయిరూపాయిలు ... మాత్రము తక్కువధరకు తమ ... నుండి యిచ్చుటకు ఒప్పుకొన్నారు. ప్రస్తుతము అదే ప్రకారము అమలుజరుగుచున్నది. కాని లేవనింగు కోపణాపద్ధతులవల్ల పేదకూలీజనులకు చాలా యిబ్బందులకలుగుచున్నవి. ఏమ్యూనాపని వేగిరపస్తు వుల తక్కువనరకు దొరకుట లేదు.

ఆర్యసమాజము యొక్క ఎన్నికలు

(ఒకటి)

... జూను ౨౩న ఆదివారము ఉదయము ... కాచిగూడలోని ఆర్యసమాజములో ఒకసాధారణసభ జరిగెను. అందులో ఈక్రింద వారు ఎన్నుకొనబడిరి.

ప్రధాన: శ్రీ ... గారు. ఉపప్రధాన: శ్రీ ఎం. ... గారు, మంత్రి: శ్రీ ... గారు, ఉపమంత్రి శ్రీ ఎం.బి. ... గారు. శ్రీ ... కోశాధ్యక్షులు. ... పుస్తకాధ్యక్షులు. శ్రీ ... లింగయ్య గంగారాం గారు.

ఈరానీల దుండగాలు

ఈరానీలు రెండుతెగలుగా బయలుదేరి నగర ప్రాప్తిములో పంగానగమునను బయలుదేరినారు. వీరు రెండుతెగలుగా ప్రయాణమును చేయుచున్నారు. ఒకముఠా రైలుమీద వెళ్లుచు ఖమ్మంమెట్టునకు [illegible] రైలులో [illegible] దొంగిలించినారు [illegible] అరెస్టుచేసి జేలులోవేసి విచారణజరుగుచున్నారు.

ఇక రెండవముఠా రోడ్డుమార్గమున సంచారము చేయుచు గుడిసెమ్మలున్న స్త్రీలను [illegible] గ్రామములో విపరీతముగా మొదలైనది. [illegible] బండి శవమును వహనముచేయుటకొరకై [illegible] పంపబడుచుండెను. అక్కడనుండి వెళ్లి ఒక [illegible] ఇదేమి అన్యాయమని [illegible] వారిని దెబ్బలుకొట్టిరి.

ఈమేడవయం "అంబి హోటలు"లో [illegible] తాగుచుండిన అతనిజేబులోఉన్న నూరురూపాయల నోట్లను ఒక ఈరానీ దొంగిలించెను. అంతట ఆహోటలులోవున్న జనము చుట్టుముట్టగా తనదగ్గరనున్న మనీపర్సును క్రిందపారవేసెను. ఇది జరిగినప్పుడు ఒక పోలీసు కానిస్టేబులు కూడా అక్కడనేవుండెను. కాని వానిని గిరస్తారు చేయలేదు.

ఈమేనాటి సాయంత్రము ఖమ్మంమెట్టుతో పదమూడుబండ్లను ఈరానీవారలు పట్టుకొని వారి సామానులు ఎక్కించిరి. ఇదేమి అన్యాయమునగా మమ్ములను వైరాపారముతీసుకొని వెళ్ళిన మీ బండ్లను విడిచిపెట్టెదమని చెప్పిరి. ఈసంగతి మాకుతెలవగా నేమును పమువల్లి అభ్యంకర్య్యగారును వెళ్లి [illegible]

[illegible]

ఒప్పు
చిర్రావూరి లక్ష్మీనరసయ్య,
(సా.రా.సం.సం. ఖమ్మంమెట్టు తాలూకా కార్యదర్శి)

సవరణ అవుచుంది

[illegible]

ఖమ్మం

హరిజన హాస్టల్

ఖమ్మంమెట్టు హరిజన హాస్టల్ ఆర్గనైజరు శ్రీ [illegible] యీ మాత్రమును [illegible] ప్రకటించుచున్నారు.

"ఖమ్మంమెట్టులో హైస్కూలులో గాని, [illegible] చదువుచున్న [illegible] విద్యార్థులకు మాసోపదనమున్నది [illegible] హాస్టలుయందు ఉచితముగా సౌకర్యములు ఏర్పాటు చేయబడును. [illegible] విద్యార్థులకు పుస్తకములు [illegible] సహాయము చేయబడును. ఖమ్మంమెట్టు [illegible] విద్యార్థులకు ముందు స్థానములు ఇవ్వబడును. కావున పారిశుద్ధ్యము, హరిజనసేవాసక్తి గల హరిజన విద్యార్థులను సిఫారసు చేసి పంపవచ్చును. దరఖాస్తులు ౧౫వ తారీఖు (జూన్) వరకు మాత్రమే అంగీకరింపబడును.

హాస్టలునందు సీట్లు మితముగనే యుండును, కనుక దరఖాస్తులు త్వరలో పంపవలయును.

ఈ సంవత్సరము వేసంగి సెలవులలో ఈ హాస్టల్ నందుండి విద్య నభ్యసించిన విద్యార్థులు తాళ్ళూరి గోపాలకృష్ణయ్య, బంటి [illegible], యక్కా శంకరరావుగార్లు కాలినడకన గ్రామగ్రామాలు తిరిగి [illegible] విరాళములు వార్షికములుగా వసూలుచేసిరి. ముఖ్యముగా పోచవరం, దుబ్బతోట, [illegible] మొదలగు గ్రామముల యందున్న [illegible]

౧. [illegible]
౨. [illegible]
౩. [illegible]
౪. [illegible]
౫. [illegible]

[illegible]

కొమ్మినేని [illegible],
ఆర్గనైజరు.

[illegible] దేవాలయోద్ధరణ

[illegible]

[illegible]

స్త్రీల ఆరోగ్యము, సౌఖ్యము కొరకు [illegible]

హైదరాబాదు (దక్కన్)

జాబిల్లి

ఆంధ్ర సంగీత సాహిత్యములు

మన ఆంధ్రదేశమునందు ఉండెను నిజాం రాష్ట్రపు ప్రాంతములందు సాహిత్య సంగీతములకు వ్యాప్తి కాలేదు. దీనికి హేతువేమి? విద్వాంసులు లేకనా! కవులు లేకనా! గాయకులు లేకనా! చిత్రలేఖకులు కరువా! ఏకశిలాధీశ్వరుడు—వారి నాదరించువారు లేకనా! [illegible] గల తెలంగాణము చంద్రకాంత స్థాయి గానమును [illegible] మన పట్టణముగాదా! అన్నాగురువులకే [illegible] దినముల పర్యంతము వారికి భోజన సౌకర్యంబులొసంగి [illegible] మన నగరముగాదా! మన సికింద్రాబాదునందు లక్ష్మి [illegible] మన తెలంగాణ సంస్కృతి [illegible] తెలంగాణ మన యరవసోదరుల సంఘశక్తిని గమనించి [illegible] యీ యాంధ్రసంగీత సాహిత్యములకు [illegible] గోలకొండ పత్రికలలో యితరుల ఆంధ్ర సంగీత సాహిత్యముల యభివృద్ధికై [illegible]

[illegible]

ఇట్లు
ఆ. వే. వర్ధనేయశర్మ.

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుటచాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరలగల ఔషధములు మరియు కొద్దిమాత్రమే. ఓషధులుండే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహణము హాయిగా పనిచేయు [illegible] వైద్యమహాశయులు హైదరాబాదు [illegible] ఫార్మసీనుండి ఔషధములు తెప్పించి రోగులకందించుచున్నారు.

[illegible] ఆయుర్వేద ఫార్మసీ

[illegible] నుండి చాలాపెద్దఎత్తున ఔషధములు, భస్మములు, ద్రావకములు, సిందూరములు మొదలగునవి సులభముగా సంగ్రహించబడును.

చిరునామా:—
[illegible] ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్
సౌకారా: ఉస్మానీ, తారుఆఫీసుయెదురుగా హైదరాబాదు-దక్కన్.

గోలకొండ గ్రంథాలయం

ఆంధ్ర సర్వస్వము: పుటలు [illegible] వెల కల్తూరు రు. [illegible] దొరకుస్థలము ఆంధ్ర పబ్లిషర్సు; [illegible] బ్రేనరోడ్డు, రాయపేట! మద్రాసు. సంపాదకుడు: మాగంటి బాపినీడు గారు.

చక్కనికూర్పు, ముచ్చటైన బైండు, దాదాపు మనంచలపుటలు, ఆంధ్రజిల్లాలనుగురించిన వివిధ విషయముల సమాచారములు, అంకెలు గలిగిన చూప [illegible] విఖ్యాతఆంధ్ర నాయకులగు మాగంటిబాపినీడు బి.ఏ.బి. (కాలేజ్) ఎం.ఎస్సి. (కాలిఫో) ఎం.ఎల్.ఏ. గారి సంపాదకత్వమున వెలువడినది. ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులగు డాక్టరు క. రామలింగారెడ్డి గారి ముఖబంధము గ్రంథమునకు వన్నెదెచ్చు చున్నది.

పుస్తకము ముద్రిత మై వెలువడు సమయమున సంపాదక మహాశయుడు రాజకీయ నిర్బంధమునం దుండుటచే వారిధర్మపత్ని శ్రీమతి [illegible] దీనిని ప్రకటించియున్నారు. ఈ యుత్తమ గ్రంథము [illegible] కంపుకూరి వీరేశలింగం, దేశోద్ధారక నాగేశ్వరరావుగార్ల స్మరణ చిహ్నముగా ఆంధ్రదేశమునకు సమర్పితమైనది.

గ్రంథమున చారిత్రిక, ధార్మిక, ఆర్థిక, సారస్వతాది వివిధవిషయములనుగూర్చిన ఉచిత వ్యాసములు కూర్చబడినవి. దేశమునందున్న వివిధములగు విద్యాసంస్థలు వివరముగా [illegible] బడినవి. ఆంధ్రదేశమునుగూర్చిన ఇవియెయనే, దాదాపు [illegible] విషయములనుగూర్చిన అంకెలు, విడివిడిగా [illegible] వ్యాసములలోనే, చేర్చబడినవి. "ఆంధ్ర సర్వస్వము" అనుపేరు సార్థకమగునట్లు, [illegible] కాలములో [illegible] చేయబడినట్లు కానవచ్చుచున్నది. ఇదియొక [illegible]. ముఖ్యముగా సంపాదకుడు [illegible] నిర్బంధములో నుండ [illegible] సంకల్పమును [illegible] జేయబడిన ఈ కృషి [illegible] శ్రీ బాపినీడుగారి ధర్మపత్నికి ఈ గౌరవము యోగ్యమగు విధమున [illegible] విశ్వసించుచున్నాము.

"[illegible] గ్రంథము" అను శీర్షికలో శ్రీ [illegible] గారు వ్రాసినపీఠికనుబట్టి, "లక్ష్మణరావు, నాగేశ్వరరావు గార్లు సంకల్పించినంత గ్రంథము కాదనితెలిసి, [illegible] ఆశయములతో ఈ చిన్ని గ్రంథమును" ప్రకటింప వారు [illegible] "ఆంధ్రులగురించిన అన్ని విషయములను [illegible]" వారిసంకల్పమని తెలియుచున్నది. అనగా "ఆంధ్ర విజ్ఞానసర్వస్వము" అనపూర్తిగా నుండిన [illegible] సంపాదకుని సంకల్పమునుబట్టి స్పష్టము, ఆట్టిసంకల్పమే [illegible] "ఆంధ్రసర్వస్వము" [illegible] కారణమై యుండును. ఇట్టిదియుద్దేశము [illegible] చెప్పవచ్చును. అయినప్పటికి [illegible] గలవని చెప్పుట [illegible] యగుచున్నది. "ఆంధ్రులనుగురించిన అన్ని విషయములు" [illegible] మద్రాసు రాష్ట్రములోని ఆంధ్రజిల్లాలు, నిజాంరాష్ట్రములోని ఆంధ్రభాగము [illegible] జిల్లాలలోను [illegible] రాజధానీ నగరమగు హైదరాబాదు [illegible] లోను నివసించు ఆంధ్రులను గురించియు, [illegible] సంస్థానములోని [illegible] ఆంధ్ర ను గురించియు మధ్యపరగణాలలోని చాందా ప్రాంతీయులగు ఆంధ్రులనుగురించియు వారిభూ భాగములనుగురించియు ఎక్కువసంగతులు దీనిలో కావలసియుండెను. ఆంధ్రదేశములోని ఈ భాగము విభిన్నాంశములు వివరములతో మార్చబడుట అవసరము. [illegible] ప్రత్యేక వ్యాసము [illegible] ప్రభుత్వమువారు ప్రకటించిన నివేదికలలోని యంకెలను సమాచారములను [illegible] చేర్చుట సులభముగానే యుండెను. కాని [illegible] (పుటలు [illegible]) ఆంధ్రజిల్లాల పటము [illegible] లో, నిజాం రాష్ట్రములోని ఓరుగల్లు జిల్లాకూడ చూపియుండెను. ఈ జిల్లాపటము [illegible] "ఇది ప్రస్తుతము నైజాం రాష్ట్రములోనున్నను, తెలుగుదేశమేయనుట దీనిచరిత్రమువలన, ఈప్రాంతమందలి ప్రసిద్ధస్థలవిశేషములవలన తెలియజేస్తున్నాము" అని వ్రాయబడినది. ఇది సంపాదకులయుద్దేశమును నిర్ణయించుటలో [illegible] తావొసగుచున్నది. మిగిలిన ప్రాంతము (మధ్యపరగణాలు, మైసూరు సంస్థానము)ల గురించి ఈమాత్రమైనలేదు. ఈకారణములవలన [illegible] గ్రంథము ఆంధ్రసర్వస్వము అనుపేరుతో [illegible] [illegible] సంకు [illegible] సంపాదింపుచున్న [illegible] తలచుచున్నాము.

ప్రయత్నము గొప్పది. పరిశ్రమఫలితము. ఇప్పటికాలములో ఇట్టి గొప్పగ్రంథమును ప్రచురించు [illegible] యిబ్బందులు-ముఖ్యముగా సంపాదక మహాశయులు ప్రభుత్వమువారి నిర్బంధములో నున్న సమయములో దీనిని వెలువరించుటలో కలిగియుండు కష్టములు-ఆలోచించినచో; కనుక లోపములనుజూపుటకంటె; దీనిప్రచురమును అభినం

శ్రీ॥శ్రీ॥ గాజులలక్ష్మయ్యగారి అపూర్వ ధర్మము

ప్రాథమిక పాఠశాలలో పాధ్యాయపదవిని నిర్వహించి ఆదర్శప్రాయుడైన బెజవాడ వాస్తవ్యులు గాజులలక్ష్మయ్యగారు [illegible]-రవ తేదీన బెజవాడలో స్వర్గస్థులైరి. చనిపోవుటకుపూర్వము వారు [illegible] తేదీతో లక్ష్మయ్యగారు [illegible] వ్రాసి రాయ[illegible] లక్ష్మయ్య [illegible] పెద్దలను వ్యవహర్తలనుగా [illegible] రిజిస్టరు చేయించిరి. శ్రీ లక్ష్మయ్యగారి పేర బెజవాడ గాంధీ కోఆపరేటివు బ్యాంకులో రూ[illegible] లున్నవి. విజయవాడ సెంట్రలు కోఆపరేటివు బ్యాంకులో రూ[illegible] లున్న [illegible] రూ[illegible]. నగదున్నూ రామానగరములో ఒక యిల్లున్నూ, బయలుస్థలమున్నూ గలదు. ఇల్లు ఖాళీస్థలమునూ అమ్మి నగదు చేసి మొత్తము ధనమునుండి యీ క్రిందివిధముగా పాయాలను ధర్మములు చేయవలెనని లక్ష్మయ్యగారు విల్లులో వ్రాసిరి:—

(౧) శ్రీ శ్రీ [illegible] రామమోహన ఆంధ్ర గ్రంథాలయం బెజవాడ రూ ౪౦౦,
(౨) శ్రీ [illegible] హనుమంతరావు గ్రంథాలయం బెజవాడ ౪౦౦
(౩) శ్రీ రామమోహనధర్మ గ్రంథాలయం బెజవాడ ౨౫౦,
(౪) శ్రీ కార్మిక గ్రంథాలయం బెజవాడ ౨౫౦,
(౫) శ్రీ మహాత్మాగాంధీ గ్రంథాలయం మైలవరము ౭౦౦,
(౬) ఆంధ్ర నాటకవిద్యార్థి సం. హరిజన బాలికల వసతిగృహం ౪౦౦,
వేముల కూర్మయ్యగారు నడుపునది)
(౭) మిత్రబంధువర్గమునకు ౧౦౫౦,
తనజీవితచరిత్రకు ౧౦౦,
తన అంత్యక్రియలకు ౧౫౦.

[illegible] విధముగా ధర్మములు [illegible] శేషించిన సొమ్ము బెజవాడ హిందూ హైస్కూలు కమిటీవారి వశము చేసి, అందు పైవచ్చు వడ్డీని బ్రాహ్మణేతర విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టవలెనని లక్ష్మయ్యగారు విల్లులో వ్రాసిరి. స్వర్గీయ లక్ష్మయ్యగారు సామాన్య విద్యావంతుడైనను తన కష్టార్జితమును ప్రజాసంస్థలకు వినియోగించుట కడుసంతోషదాయకము. ముఖ్యముగా విజ్ఞానసంస్థలైన గ్రంథాలయములకును హరిజనబాలికల విద్యాశ్రమమునకును విద్యాసంస్థ [illegible] ధారి విరాళములిచ్చుటచే లక్ష్మయ్యగారు [illegible] ఆదర్శప్రాయులైరి.

వీరి నాదర్శముగాగైకొని ధనవంతులగు దాతలు ఇట్టి ధర్మములు చేసి శాశ్వతకీర్తిని గడింతురుగాక. ఈకాలమున ఇట్టి ధర్మముల యావశ్యకత ఎంతయో గలదు.

స్వర్గీయ లక్ష్మయ్యగారిచే నియమింపబడిన వ్యవహర్తలు, [illegible] సఫలీకృతమగునట్లును [illegible] జూచి విజ్ఞానసంస్థలకిట్టి విరాళములిచ్చిన స్వర్గీయ లక్ష్మయ్యగారి యాత్మకు శ్రీకృష్ణభగవానుడు శాశ్వతశాంతి నొసంగుగాక యని వేడుచున్నాను.

మల్లెల శ్రీరామమూర్తి
(సహాయకార్యదర్శి, ఆంధ్రదేశగ్రంథాలయసంఘము)

దించుట న్యాయమై యుండును. భాషాభిమానులగు ఆంధ్రులు దీనినికొని చదివి [illegible] సంపూర్ణ [illegible] తెలిసికొందురనియు, అప్పుడు [illegible] లోపములుకూడా సవరణ [illegible] ప్రయత్నములు [illegible] నుండి [illegible] గాంధీ సంపాదకుల విశాలతరముగా [illegible] ప్రసన్నమగుచున్నదని [illegible] యాశించుచున్నాము.

[illegible] వ్యాపారమున [illegible] సంపాదక దంపతులు ధన్యులు.

అర్డినెన్సు చెల్లదను తీర్పు

భారతదేశరక్షణ నియమాలలో [illegible] నియమసంగతి

ఇదివరలో భారతదేశపు ఫెడరల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తియగు గ్వాయర్ గారు ఒక అభియోగ విచారణలో వచ్చిన భాగమునుగురించి విచారణచేసి భారతదేశరక్షణనియమాలలోని [illegible] నియమము చెల్లదని తీర్పునిచ్చియుండిరి. అందువల్ల అనియమముక్రింద జెయిళ్ళలోనుంచబడిన గాంధీగారి యనుచరులను విడుదల చేయవలసినదే. వైస్రాయిగారు అనియమమును చెల్లునట్లు చేయుటకై తమఅధికారమును వినియోగించి అర్డినెన్సొకదానిని జేసిరి. కానిఇప్పుడు కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తులు మిత్రర్, సేన్ గార్లు కలిసి స్పెషల్ బెంచిగా ఏర్పడి, ఒకదరఖాస్తును విచారించినపుడు ఇచ్చినతీర్పులో వైస్రాయిగారి సదరుఅర్డినెన్సుకూడ చెల్లదనినారు. ఈతీర్పు [illegible] రవ తేదీన ఇవ్వబడినది. శాసనసభాసభ్యులగు నిహారేంద్రదత్ మజుందారు మున్నగు [illegible] మంది పైజెప్పిన [illegible] నియమముక్రింద జైలులోనుంచబడిన ఖైదీలు వీరలను జెయిలులో ఎందుకు ఉంచినారో ఎప్పుడు ఉంచినారో తెలుపుచు వీరలను కోర్టుకు తెచ్చి చూపించవలసినదని జెయిలు అధికారికి ఆజ్ఞనీయవలసినదనియు తమను తెచ్చిచూపినతర్వాత కోర్టువారు న్యాయము విచారించవలెనని యు వీరల పక్షమున ఒక విజ్ఞప్తి కలకత్తా హైకోర్టులో సమర్పించుకొనబడినది. ఆవిజ్ఞప్తిని విచారించి స్పెషల్ బెంచివారు పైన చెప్పిన తీర్పునిచ్చిరి. విజ్ఞప్తిలో పేర్కొనబడిన [illegible] ఖైదీలలో [illegible] కోర్టులో హాజరు చేయబడిరి. వారలను వదలి పెట్టవలెనని న్యాయమూర్తులాజ్ఞ పించిరి, కాని వారలను వదలిపెట్టిన వెంటనే [illegible] సం॥ప్ర [illegible] వ రెగులేషను ప్రకారము కోర్టు ఆవరణలోనే వారలు మళ్లీ అరెస్టుచేయబడి జెయిలుకు పంపబడినారు. తీర్పులో న్యాయమూర్తి ఖోండ్కర్ గారు భిన్నాభిప్రాయమునుదెలిపిరి.

న్యాయమూర్తి మిత్రర్ గారు తమతీర్పులో కేంద్రభారతీయశాసనమునుగాని ప్రాంతీయశాసనములుగాని రద్దుచేసి రద్దుచేసినదాని స్థానములో వివరముగా క్రొత్తవిర్పాటును గావించుటకు గవర్నరు జనరలుగారికి అధికారములేదని చెప్పిరి. అందువల్ల వైస్రాయిగారి [illegible] సం॥పు [illegible] అర్డినెన్సులోని [illegible] వారి అధికారానికిమించినదని మిత్రర్ గారు తెలిపిరి.

ఫిషర్ గారి వ్యాసాల నిషేధము

క్రొత్తఢిల్లీ, జూన్ ౪

భారతదేశ రక్షణనియమములలో రక్షణనియమవల్ల కలిగిన అధికారము నుపయోగించి ఇండియా ప్రభుత్వమువారు అమెరికనుల పత్రికాజీవనుడును గ్రంథకర్తయునగు లూయిఫిషరుగారిచే వ్రాయబడినట్టిగాని లేక చెప్పబడినట్టిగాని వ్రాయబడినవని లేక చెప్పబడినవని తోచునట్టిగాని ఇండియాసంబంధములైన విషయములన్నియు, బ్రిటిష్ ఇండియాలో అసలుమూలము నకలుగాని, లేక తర్జుమానుగాని పుస్తకములోగాని, కరపత్రములలోగాని, వార్తాపత్రికలోగాని లేక మరియే పత్రములోగాని ప్రకటించుటకుముందు ఆ పత్రముయొక్క ముద్రాపకుడుగాని, ప్రకాశకుడుగాని, లేక సంపాదకుడుగాని దానిని పరీక్షకై క్రొత్తఢిల్లీలో [illegible] అడ్వైజరు పంపించవలెనని ఆజ్ఞాపించినారు. పైచెప్పినట్టి ఏవిషయమునుగాని [illegible] అడ్వైజరుయొక్క అనుమతిలేకుండ ఏముద్రాపకుడుగాని, ప్రకాశకుడుగాని, సంపాదకుడుగాని బ్రిటిష్ ఇండియాలో ప్రకటించరాదు.

దేశములో నిర్బంధ చర్య

(అ-ప్రె. మరియు యు-ప్రె.)

గుడివాడ, జూన్ ౬

గుడివాడ రైల్వే విధ్వంసపు అభియోగమునుగూర్చి డిప్యూటీ మేజిస్ట్రేటుగారు తీర్పు చెప్పినారు. భారతదేశరక్షణ నియమాలననుసరించి వారు వి. శ్రీరాములు మున్నగు నలుగురికి మూడేసి 3 నెలల కఠినకారాగారవాసమును విధించినారు. మరి రామునికి రెండేళ్ల 3 నెలల ఖైదును విధించినారు.

గుడివాడకును మోటూరుకును మధ్యను గుడివాడకును నూజెళ్ళకును మధ్యను రైలు దారులను పోయిన ఆగస్టుమాసములో విధ్వంసము చేసిరని వీరలపై నేరము మోపబడియుండెను.

డిబ్రుఘర్, జూన్ ౭

లఖింపూర్ జిల్లాలో డిబ్రుఘర్ సబ్ డివిజనులో జిల్లా మేజిస్ట్రేటుగారు వ్రాసియిచ్చిన అనుమతిపత్రము లేకుండ ఊరేగింపులనుగాని, బహిరంగసభా వేశములనుగాని జరుపుట మే నెల 31నుండి ౬ నెలలవరకు పనికిరాదని నిషేధాజ్ఞ చేయబడినది.

కరాచి, జూన్ 3

యుద్ధప్రయత్నములను దక్కగా జరుపుటకు ఆటంకము కలిగించగల న్యాసమునొకదానిని ప్రచురించినందుకై "అజాద్" అనుపత్రిక యొక్క సంపాదకుడగు వకాల్తీ అబ్దుల్ కరీంభట్టుగారిపై నేడు భారతదేశరక్షణనియమాలననుసరించి నేరములు విచారించబడినవి.

కరాచి, జూన్ 2

శాసనసభలో సభ్యుడైన కాంగ్రెసుపక్షీయుడగు డాక్టర్ పోపటలాల్ లో పట్నాక్ గారిని కరాచిజిల్లా జెయిలునుండి నేడు విడుదలచేసినారు అటువెంటనే వారికి నాలుగురోజులలోగా కరాచి వదలిపెట్టిపోవలసినదను ఆజ్ఞనిచ్చినారు. నేను మరియిద్దరు కాంగ్రెసు సెక్యూరిటీ ఖైదీలుకూడ కరాచి జెయిలునుండి విడుదలచేయబడినారు.

అహమ్మదాబాదు, జూన్ 8

నేడు నగరమేజిస్ట్రేటు గుజరాతి హరిజనసేవక సంఘముయొక్క అధ్యక్షుడును సబర్మతి హరిజనాశ్రయముయొక్క మేనేజరున్ను అగు సరసూరి పారిఖ్ గారికి భారతదేశరక్షణనియమాలక్రింద నను, ముద్రణములకును పుస్తకముల రిజిస్ట్రేషనుకును సంబంధించిన శాసనము క్రింద నను నేరములకై ఆరు నెలల కారాగారవాసమును, 3 నెలల సాధారణమైన ఖైదును అక్షేపణీయమైన రచనలను కలిగియుండెనను నేరమునకై విధించినారు.

సక్కర్, జూన్ ౩

రాజకీయములైన ఖైదీలను గురించి నాలుగు నెలలపాటు విధించబడిన సుక్కూరు జిల్లా లోని ప్రసిద్ధ కాంగ్రెసు పక్షీయుడగు నిరంజ దెహాస్వామి గారిని ఆ ప్రభుత్వమువారి ఆజ్ఞపై సెక్యూరిటీ ఖైదీనిగ జేసినారు.

లాహోర్, జూన్ ౩

లాహూరులో జోక్ మెహతా గురుద్వార దేరా సాహిబ్ దద్దకూలిన సిక్కులగుంపు మేజిస్ట్రేటు శాసనమునకు సమీపమున అవనపు పోలీసుల గుంపును మళ్లించినారు మన్నారు. ఈ అల్లరికారణ మింకను తెలియుట లేదు. ఇంకను పక్కనయుండిపో లీసులు రక్షింపబడినారు.

నాసిక్, జూన్ ౫

నాసిక్ జిల్లాకు చెందిన అనుమానిత కాంగ్రెసు పక్షీయులు పోయినవారిని నాసిక్ సెంట్రల్ జెయిలునుండి విడిచిపెట్టబడిరి. కాని అటు వెంటనే నాలుగులో ఆనేకులను జిల్లామేజిస్ట్రేటు కోర్టులో అనుకూలమైన ప్రశ్నలకు ప్రత్యుత్తరములిచ్చుటకై హాజరు కావలసినదనుచు నోటీసులు అందజేయబడినవి.

బెజవాడ, జూన్ ౫

అనంతపురమునకు చెందిన ప్రసిద్ధ కాంగ్రెసు పక్షీయుడగు కల్లూరు సుబ్బారావుగారిని మద్రాసు మండలి అమరావతి లోని డిటెన్షన్ క్యాంపునుండి ఆరు నెలలపాటు పోలీసుకాపలాతో పంపిపెట్టినారు.

అహమ్మదాబాదులో

తుపాకులు పేల్చుట

మిల్లుల మూసివేయుటపై

[అ-ప్రె. మరియు యు-ప్రె.]

అహమ్మదాబాదు, జూన్ ౯

అనేకస్థలములలో రాళ్లు రువ్వబడగా పోలీసులు తుపాకులు ప్రేల్చుటయేగాక లాఠీప్రయోగములను కూడ చేసిరి. ఒకరు గాయపడగా అతనిని ఆస్పత్రికి చేర్చిరి. అనేకమైన అరెస్టులు చేయబడినవి. మిల్లులు, మార్కెట్టులు మూయబడినవి.

కోల్హాపూరు, జూన్ ౯

కట్కోళు వద్ద ఒక మెయిలు మోటారుపై నెంబరు అకస్మాత్తుగ టపాసంచులను దోచుకొని పోయినట్లు పోలీసులు విధ్వంసకులను కొన్ని మైళ్ళవరకు తరిమిరికాని తుదకు వారలు పారిపోయిరి.

హల్లింగడ పేటలో కొల్హాపురిలో గ్రామచావడియు, రికార్డున్ను కొందరు సాయుధులచే తగులబెట్టబడినవి.

రాయబాగు మహల్ లో నాలుగు ప్రభుత్వపు బంగళాలు సాయుధులచే తగులబెట్టబడినవి.

బెల్గాం, జూన్ ౯

శ్రీ కృష్ణక మర్ గారును, మరి ౫ మందియు సులేభావి రైల్వేస్టేషను సమీపములో విధ్వంసక్రియలకై ౯ నెలలు మొదలు ౧౫ నెలలవరకు కఠినములైన ఖైదుశిక్షలును, రూ 25 లు మొదలు కొని రూ ౨౦౦ల వరకు జుర్మానాలు విధించబడినారు.

విదేశాల విశేషాలు

జర్మనీలో పనులకై

ఫ్రెంచి వారల నిర్బంధము

ఇప్పుడు విచీ ఫ్రాన్సును రాజ్యాని పాలిస్తున్నల వల్ గారు హిట్లరుగారితో ఇటీవల మాట్లాడినదాని ఫలితముగా విచీలు ౧౮ యేండ్లనుండి ౫౦ యేండ్ల లోగా ఎలకులు ౩ వేల మంది ఫ్రెంచివారలను జర్మనీలో పనులను చేయుటకు పంపుటకై విచీ ఫ్రెంచి ప్రభుత్వము ఒప్పుకొన్నవి.

సెకందరాబాదు, జూన్ ౧౦

పకానివ్యాపీఠపు కార్యనిర్వాహక వర్గము వారు సన్నిపాతయంకాలము సభావేశములో ఆ విద్యాపీఠపు ఏహోటలులోగాని దానిదాని అధికారి యొక్క ప్రవేశముపొందినవారి అనుమతిలేకుండ ఎట్టిసభనుగాని ప్రదర్శనముగాని జరుపరాదనియు, ఏహోటలులోగాని బయటివారిని ఆహ్వానించి ఎట్టిరాజకీయ సభనుగాని జరుపరాదనియు. హోటలులలో జరుపబడే సభల కార్యక్రమము ముందుగవారికి వాటిని తెలుపవలెనని తీర్మానించిరి,

పిశ్లైట్, జూన్ ౯

ఆస్సాంరాష్ట్రపు జమియతుల్ ఉలేమా యొక్క అధ్యక్షుడని చెప్పబడునట్టి మౌలానా ముఅరుసూలిముంతాజుమహమద్ గారును, బని యూ హాంగ లకు చెందిన మరి కొందరు స్పెషల్ కానిస్టేబిల్లుగా పనిచేయుటకై కోరబడియుండిరి. వారలకు కాని మిక్కిలి హాబీగంజులో మేజిస్ట్రేటుగారు ఆజ్ఞోల్లంఘనమునకై ఒకరోజు ఖైదు విధించినారు. తక్కిన 3గురు ఎవరనగా హబీగంజ జమియతుల్ ఉలేమా అధ్యక్షుడును, ఆ స్సాం రాష్ట్రపు జమియతుల్ ఉలేమాయొక్క ప్రసిద్ధసభ్యులును అయియున్నారు

పాట్నా, జూన్ ౯

ఉత్తరబీహారులో సింఘుమా అవగాహనలోని గ్రామవాసులున్న ప్రదేశముపై రూ ౨౫ వేలు జుర్మానా విధించబడినది.

నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

హైదరాబాదు (దక్కన్), అమర్దాద్ ౯

ఈ పరిషత్తు కార్యదర్శులు యీ క్రిందివిధముగా ప్రకటించుచున్నారు.

ఆవల జరిగిన మొదటి కార్యనిర్వాహకవర్గ సమావేశములో పరిషత్తుయొక్క సంవత్సరకార్యప్రణాళిక నిర్ణయముచేయబడి కేంద్రసమితియొక్కయు ఉపసమితుల యొక్కయు విధులు నిర్ణయింపబడినవి.

కేంద్రసమితి యొక్క విధులు

1 ప్రతిగ్రంథాలయము నుండవలసిన కనీసపు పుస్తకములయొక్క పట్టిక సిద్ధముచేయుట.

2 ప్రకృతివిజ్ఞానము, తత్త్వశాస్త్రములకు సంబంధించిన పారిభాషికపదముల పట్టికను సిద్ధము చేయుట. (ఈపనికై శ్రీయుతులు సురవరం ప్రతాపరెడ్డి, చిరతనమఠయోగి ప్రకర్త్యం, ఆదిరాజు వీరభద్రరావుగార్లుగల ఒక ఉపసంఘము నియమింపబడినది.

3 హిందీప్రచారకమండలివారు జరుపుచున్నట్లు తెలుగులో పరీక్షలు జరుపుట. (దీనికై ఒక పఠ్యప్రణాళికను సిద్ధముచేయుటకుగాను శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, ఆదిరాజు వీరభద్రరావు బుక్కపట్నం రామానుజాచార్యులు గార్లుగల ఒక ఉపసంఘము నియమింపబడినది.)

4 మూడునెలలకొకసారి, ఈక్రింది విషయము లతో కూడిన ఒక సప్లిమెంట్ జిల్లాసమితులకు పంపుట.

(అ) ఆకాలములో ప్రచురింపబడిన ఉత్తమ గ్రంథముల పట్టిక

(ఆ) సాంకేతిక పదముల పట్టిక

(ఇ) ఇతరవిషయములు,

5 ఈక్రింది విషయములపై పుస్తకములు వ్రాయించుటకుగాను యేర్పాటుచేయుట.

(i) ఆంధ్రుల సాంఘిక చరిత్ర.

(నన్నయనుండి నేటివరకు)

(ii) భారతసామ్రాజ్యాంగచరిత్ర

(iii) మనస్తత్త్వశాస్త్రము.

6 సంవత్సరాంతమున, వివిధసమితుల నుండి వచ్చిన లిఖితపత్రికలలోని ఉత్తమరచనలను సంచిక రూపముగా, వార్షిక నివేదికతోబాటు ప్రకటించుట.

జిల్లాసమితులయొక్క విధులు

1 గ్రంథాలయములు, పఠనాలయములు లేని చోట వాటిని నెలకొల్పి, వృద్ధికరముగా లేనివాటిని చక్కబరచుట.

2 జిల్లాలోని వివిధ రచయితల సాహిత్యసేవను అసహాయమతో లిఖితపత్రికను ప్రకటించుట. దాని యొక్క ప్రతిని కేంద్రసమితికి పంపుట.

3. ఆంధ్రుల సాహిత్యము, సంస్కృతి, చరిత్ర మున్నగువానికి సంబంధించిన తాళపత్రగ్రంథములు శాసనములు, గాథలు, గేయములు, పల్లెపదాలను సేకరించుట

4 జిల్లాసమితులు సమకూర్చిన సభ్యత్వపు చందాలోనుండి సగము కేంద్రసమితికి పంపుట.

కిర్లోస్కర్వాడిలో పోలీసుల సోదా

రెండు నాటుపిస్తోళ్లు చిక్కుట

భూగర్భంలో ఉంచియుందురని అనుమానము

పూనా, జూన్ ౯

కిర్లోస్కర్ బ్రదర్సు కంపెనీకి చెందిన యస్. వి. కిర్లోస్కర్ గారు పత్రికలకిచ్చిన ఒక ప్రకటనలో ఈక్రిందివిషయములు తెలుపబడినవి.

సతారాపోలీసులు మార్చినెలలో కిర్లోస్కర్ బ్రదర్సు కంపెనీవారి కిర్లోస్కర్ వాడిని ఆకస్మికముగా సోదాచేసి ఒక పెద్ద ఇనుప కుండిలోనుండి రెండుపిస్తోళ్లు జప్తుచేసికొనిరి. అదేరోజు నర్మదాదేవిగారి యిల్లు కూడ సోదా చేయబడెను.

శ్రీ శంకరరావుగారు ఈ విషయమునంతయు గోప్యంగా అట్టి సంస్థాపకుల యిల్లరను మాత్రమే ఏ.ఐ.సి.గారి ఉద్యోగులలోనొకరని, ప్రభుత్వమునకు గల సమాచారమును బట్టి నిల్వయుంచిరి. ప్రభుత్వమునకు సంబంధించిన వారలు ఎవరున్నూ అరెస్టు కాలేదు. ఈ విషయమై పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు. కిర్లోస్కర్ వాడిలో ఆయుధములు తయారుచేయుట లేదనియు, సోదాలో దొరికిన పిస్తోళ్లకు కారణము భూగర్భములో ఎవరో వానిని దాచియుంచి యుందురని అనుమాన మేర్పడినదనియు తెలిసెను-

(అ-ప్రె)

చందా వివరాలు
సం॥రము చందా ౭ పది రూపాయలు
ఆరు నెలలకు „ ౩-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సం॥ చందా కల్దారు
విడి పత్రిక ౦ ౧-౨
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 11 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 14-6-1943

తిరువాన్కూరు సంస్థానోద్యోగులు

నూరుమంది తాత్కాలికపు తొలగింపు

తిరువేంద్రం, జూను

ప్రభుత్వమువారు ఒక ప్రకటనలో ఈక్రిందివిధముగా తెలిపినారు.—

జిల్లానుమరియు, తాలూకా కచ్చేరీలలోను, ఇతరములైన రెవిన్యూ ఆఫీసులలోను, తాత్కాలికోద్యోగులు, ఖాయమైనఉద్యోగులును, స్పెషల్ ఉద్యోగులును, కానిస్టేబిల్సును, హెడుకానిస్టేబిల్సును, పోలీసుఇన్స్పెక్టరులును, యక్సైజు గార్డులును, ప్రివెన్టివుఆఫీసరులును నూరుమంది పోయిన 3 ఏండ్లలో తమసొంతముకొరకో లేక తమకు సన్నిహితులైన బంధువులకొరకో చాలపెద్దమొత్తములుగాను ఆస్తులను కొనినారు లేక సిక్కీసికొనినారు అని ప్రభుత్వమువారికి తెలిసినది

ఇదిచాలా అసాధారణమైనది విశేషమే. ఇది ఈఅధికారులు విధ్యుక్తనరులపై అధికారముగల గియున్నకాలములో కొంటపెంట జరిగినది. ఈవిషయమున విచారణచేయవలెనని ప్రభుత్వమువారికి లేదు. కాని తిరిగిన్యాయమున సేకరించబడి, పంచుట, రవానాచేయుట, సీటేసిసమయమున వారలు నేరములైన ఆక్షేపణలు వచ్చియున్నవి. ఆయుధ అధికారులను తాత్కాలికముగ ఉద్యోగములనుండి తొలగించియుంచుటస్సినది.

సిరెడుకోషులు నిర్ణయములు ఇచ్చుచున్న ప్రభుత్వమువారు రెక్కేసిర్దయిసుకొనిగాని రాలేదు. ఆఅధికారులనుండి వివరణను, ప్రమాణమును, ఇవ్వాళ రిజిస్టరించినపుడు న్యాయము తెలుసుకొనిన, జనసము గతిజ్ఞనుచేసినారు.

ఇండియాలో శాంతికై బ్రిటిషుస్త్రీలయత్నము

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారికిని ఇండియా మంత్రి అమెరిగారికిని ౨౦మంది బ్రిటిషు స్త్రీలసంతకములతో నొకవిజ్ఞప్తి లేఖ పంపించబడినది. అందులో ఈక్రిందివిధముగానున్నది.—

"ఈక్రిందిసంతకములను చేసిన మేము బ్రిటను ఇండియాలకు ఏర్పడియున్న సంఘర్షణ ఇపుడు అంతము కావలెనని కోరుచున్నాము. ఇట్లుచేయుటలో భారతదేశములోను ఈప్రపంచమందలి ఇతర దేశములలోను అనేకుల కోరికను వెల్లడించుచున్నామని మానమ్మకము. ప్రపంచయుద్ధము మధ్యవచ్చిన ఈసమస్యను, ఈప్రతిష్టంభనను అంతమొందించుటకై చేయబడిన అనేక ప్రయత్నములను మేమెరుగుదుము. కాని ఈదిక్కులు మానవునిచే తొలగించ వీలుకానివని మేమునమ్మలేకుండా ఉన్నాము. పెద్దపోరాటములన్నిటిలోను ఈదశ పోరాటమునందు సంప్రదింపులు జరుపవలసియుండును. ఇకనేమియు ఆలస్యము లేకుండ ఈపనిని అలంబించవలెనని మాకోరికయైయున్నది.

కావున ఇపుడున్న స్థితిని ఇంకను ఇట్లే ఉంచవలదని మేము సార్వభౌముని ప్రభుత్వమును కోరుచున్నాము. ప్రతిష్టంభనమును అంతమొందించుటకై జైళ్ళలోనుంచబడియున్న నాయకులతో ఆలోచించుటకై భారతీయ నాయకులకు సౌకర్యముల నీయవలెనని మేము కోరుచున్నాము.

ఈవిజ్ఞప్తిపత్రముపై సంతకములను పెట్టిన స్త్రీలలో బ్రిటిషు పార్లమెంటు సభ్యురాండ్రు పలువురున్నారు.

హైదరాబాదు డిఫెన్సు నియమాలకు ఒక సవరణ

హైదరాబాదున ప్రాండర్డుబట్ట (అగ్గువబట్ట) ౨౦తేదీనుండి గజముల బట్ట ఆగస్టు ౧౧న లేదికి రానున్నది.

... ...

భగత్ సింగు సాక్ష్యసంబంధమైన అభియోగం హైకోర్టులో శ్రీపతిరావు పన్నిట్నర్ గారి సన్నిధిలో విచారణజరుగుచున్నది. ౧౦జూనునాడు సివిల్ సర్జన్ డాక్టర్ చినాయ్ గారుచేసిన శవపరీక్షను గురించి సాక్ష్యమిచ్చిరి. ఇదివరలో ౧౦మంది సాక్ష్యాలు తీసుకొనబడినవి.

... ...

హైదరాబాదునగరఫస్టు క్లాసు సిటీ మేజస్ట్రేటు సన్నిధిలో జీవన్ సింగుఅనువతడు ఒకపోలీసుకానిస్టేబిలునుగాయపరచుటనుగురించిన అభియోగము విచారణజరుగుచున్నది. జీవన్ సింగుకపూర్వం అనుమతినియుంటిలో కిరాయకుటుంబం అక్కడినుండి తొలగించబడినతర్వాత ఆయింటికివచ్చి దుకుకుమాటాడెనని పోలీసులవద్దపోలు తీయబడినపుడు ఒకపోలీసుకానిస్టేబిలు రాగా జీవన్ సింగుపొడిచెనని అభియోగములోనిమరియు ఆపోలీసు కానిస్టేబిలును ఆస్పత్రిలో చేర్చగా చనిపోయెనట, కానిస్టేబిలుపేరు అబ్దుల్ అలీ.

* *

> హైదరాబాదు డిఫెన్సు నియమాలలో ఒకసవరణ చేయబడినది. దానిప్రకారము ను. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి ఆర్థికశాఖ అనుమతిలేనిది క్రొత్తకంపెనీని నేర్పాటుచేయరాదు. ప్రభుత్వమునకు చేసినది ప్రారంభించెనీలపునర్నిర్మాణగాని ప్రారంభించినచో క్రొత్తగా పెట్టుబడి హెచ్చుచేయుటగాని కూడదు.

సికింద్రాబాదులో దక్షిణహిందూస్థానపు తమిళసంఘమువారు ఇచ్చినసన్మానసభయందు భారతదేశపు ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగారి స్థానములో పనిచేయుచున్న సర్ యస్. వరదాచారిగారు సభాధ్యక్షతవహించుచు నేటిభారతీయులు పాశ్చాత్య జీవన పద్ధతులను అనుకరించుచుండుట సరిగాలేదని ఆక్షేపించిరి.

రూజ్వెల్టుగారితో ఫిలిప్సు సంభాషణ.

ఇండియాను రూజ్వెల్టుగారి ప్రతినిధియగు ఫిలిప్సుగారు జూన్ ౧౨వతేదీన వాషింగ్టను నగరములో రూజ్వెల్టుగారితో సంభాషించిరి.

ప్రకటన

ఒక లిష్టరుఇంజన్ ౬ హార్సుపవరు గలది క్రూడుఆయిల్ మిషన్ దానివెంట కిర్లోస్కర్ పంపు 45 అడుగుల పైపు కలదు. రామన్నపేట తా॥ భోనగిరిలో కలవు. కావలసినవారు యీ క్రింది పత్తాకుకూడా వ్రాసికనుగొనవచ్చును.

430 నెంబరు
జదీదు నాంపల్లి
హైదరాబాదు

కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుసోదా.

రాజంపేట, జూన్ ౯-

రాజంపేట తాలూకా కాన్ఫరెన్సు జరుగుచుండగా ఆతాలూకా కమ్యూనిస్టు పార్టీయొక్క ఆఫీసును సోదాచేసి ఆపార్టీవారి పుస్తకాలను, జాబులను, ఆఫీసుబోర్డును, జెండాలను, ఇతరములను పోలీసులు లాగుకొనిరి. జిల్లా అధ్యక్షుడు పి. నారసింహారెడ్డిగారిని, తాలూకా నాయకుడు అగు యం. రామకృష్ణారెడ్డిగారిని, కృష్ణాజిల్లానుండి వచ్చిన రాంమోహన్ రాయ్ గారిని భారతదేశ రక్షణనియమాలక్రింద అరెస్టులు చేసి నిర్బంధములోనుంచినారు.

— — • [యు-ప్రె.]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B L.